క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి

తల్లాడ: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని టీఎన్జీఓ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు కూరపాటి రంగరాజు అన్నారు. కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం హెచ్‌ఎం ఝాన్సీరాణి అధ్యక్షతన జరిగిన సభలో పాఠశాలలో నియమించిన గణిత బోధన విద్యావలంటీర్ వేతనం రూ.50 వేల నగదును కూరపాటి అందజేశారు. అయిలూరి శేషిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, దూళ్ల జనార్ధన్, అయిలూరి శివారెడ్డి, పోతురాజు కోటయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

రేపు వాహనాల వేలం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన ఒక ఆటో, మూడు ద్విచక్ర వాహనాలకు సోమవారం బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు ఎక్సైజ్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

అన్నదానం



భోజనం వడ్డిస్తున్న దాతలు

మధిర: మధిర పట్టణంలోని ఉత్తర సంఘంలో వేంచేసి ఉన్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు కపిల్వాయి జగన్మోహన్ రావు ప్రారంభించారు. అదేవిధంగా బంజారా కాలంలో ఉన్న శ్రీ లక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అన్నదానం చేశారు.

వితరణ

సత్తుపల్లిరూరల్: మండలంలోని కిష్టారం గ్రామానికి చెందిన పానెం సతీష్ అనారోగ్యంతో మంచానికే పరిమితమవ్వగా సతీష్ స్నేహితులు బాధిత కుటుంబానికి రూ.5వేలు, బియ్యం, నిత్యావసర సరుకులు శనివారం వితరణగా అందజేశారు. మాజీ సర్పంచ్ చెట్టుమాల రేణుక, ఈశ్వర్, శివజయప్రకాష్, అటిక గణేష్, కొలపనేని ధనుంజయరావు, పుచ్చకాయల లక్ష్మణ్‌రెడ్డి, నరసరావు పాల్గొన్నారు.

నేడు ఉపాధ్యాయులతో సమావేశం

సత్తుపల్లిరూరల్: టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సత్తుపల్లి డివిజన్ ఉపాధ్యాయులతో ఆదివారం సమావేశం కానున్నట్లు డివిజన్ బాధ్యులు జీఎస్ఆర్ రమేష్, బాల నాగేశ్వరరావులు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు స్థానిక మదర్‌థెరిస్సా విద్యాలయంలో జరిగే సమావేశానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు.


సదుపాయాలు కల్పించాలి



కూలీలతో మాట్లాడుతున్న అర్జునరావు

కొణిజర్ల: ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు రోజు వారీ కూలీ రూ.600కు పెంచి పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ వ్యవసాయ రైతు కూలీ సంఘం నాయకులు కంకణాల అర్జునరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొణిజర్ల మండలం గుబ్బగుర్తిలో ఉపాధి పనులు పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండేళ్లుగా ఉపాధి కూలీల పనిదినాల సంఖ్య తరిగిపోతుందని, పని దినాల సంఖ్య పెంచి మరింత మందికి ఉపాధి పని అవకాశాలు కల్పించాలన్నారు. నాయకులు ఎత్తర రమేష్, గండి కోట బాబు పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

మధిరరూరల్: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ప్రజలకు మండుతున్న ఎండలకు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించి అవసరమైన వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ లంకా కొండయ్య మాట్లాడుతూ... రైతులు, వ్యవసాయ కూలీలు ఉదయం 11 గంటల లోపు తిరిగి ఇంటికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సనప గోవిందు, సుబ్బలక్ష్మి, కౌసల్య పాల్గొన్నారు.

ఎండల్లో హాయ్.. హాయ్..

వేసవితాపానికి మంత్రంగా కూలర్లు, ఏసీలు

- భారీగా పెరిగిన డిమాండ్
- రూ.2,500 నుంచి రూ.15,000 వరకు





వైరారూరల్: ఎండ, వేడిమికి తట్టుకునేందుకు ప్రతీ ఒక్కరు ప్రత్యామ్నాయం వెతుకుతున్నారు. వేడి నుంచి ఉపశమనం కోసం ఏసీలు, కూలర్లను కొంటున్నారు. ఆర్థికి స్థోమత ఉన్న వారు ఏసీ అమర్చుకుంటుంటే, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల వారు కూలర్లను ఆశ్రయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చెట్లు తగ్గిపోవడం, మిగిలిన అరకొర చెట్ల కింద సేదతీరుదమనుకున్న ప్రజలకు ఉక్కపోత తప్పడం లేదు. దీంతో మార్కెట్‌లో కూలర్లకు డిమాండ్ పెరుగుతోంది. ఎవరి స్థోమత మేర వారు వేలాది రూపాయలు ఖర్చు పెట్టి కూలర్లను కొనుగోలు చేస్తున్నారు. ఇదే అదునుగా చేతి వృత్తిదారులు కుటుంబ పరిశ్రమల కూలర్లను తయారు చేస్తూ జీవన భృతి పొందుతున్నారు. దీంతో వేసవి వచ్చిందంటే చల్లదనం కోసం హాయ్ హాయ్‌గా ఉండే కూలర్ల కొనుగోలుపై ప్రజలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

సీజన్‌కు వేల సంఖ్యలో విక్రయాలు..

ఒక్కో సీజన్‌లో ఒకలా వేల సంఖ్యలో కూలర్లు అమ్ముడవుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. పలు రకాల శుభకార్యాలకు కట్నకానుకలు, బహుమతుల జాబితాలో కూలర్ చేరుతున్న నేపథ్యంలో వేసవి కాలంలో వీటికి అధికంగా డిమాండ్ పెరుగుతోంది. ఇలా ఒక్కొక్కరు రూ. 2,500 నుండి రూ. 15,000 వేల వరకు కూలర్ల కోసం వెచ్చిస్తున్నారు.

సండే స్పెషల్

ఈఎంఐపై ఏసీలు కొనుగోలు..

మార్కెట్‌లో ఏసీల ధరలు పెరిగాయి. పలు రకాల కంపెనీలకు చెందిన ఒక్కో ఏసీ ధర రూ.40 వేలకు పైగానే ఉంది మధ్య తరగతి కుటుంబాలు ఏసీలు కొనుగోలు చేసే పరిస్థితులు లేనందున వ్యాపారులు కొనుగోలు దారులు ఆకర్షించేందుకు ఈఎంఐలను అందుబాటులోకి తెచ్చారు. ఫైనాన్స్ కార్డుల ద్వారా కొనుగోలుదారుని నుంచి తొలివిడతగా కట్టించుకోని ఏసీ ధరలోని మిగతా నగదును నెలకు ధరను కేటాయించి 9 నుంచి 24 నెలల వరకు కాలపరిమితి ఇస్తున్నారు. దీంతో ఏకకాలంలో ఏసీలు కొనుగోలు చేయలేని మధ్యతరగతి కుటుంబాల వారు ఎండ వేడిమిని భరించలేక ఉపశమనం పొందేందుకు ఈఎంఐలలో ఏసీలు కొనుగోలు చేస్తున్న నేపథ్యాన మార్కెట్‌లో ఏసీల విక్రయాలు కూడా జోరుగా సాగుతున్నాయి.

పెరిగిన ధరలు

ఎండలు, ఉక్కపోత ప్రభావానికి- తాళలేని ప్రజలు కూలర్ల కొనుగోలుపై మక్కువ చూపుతున్నారు. కూలర్లను తమదైన శైలిలో అమర్చుకోని ఉపశమనం పొందుతున్నారు. ఆరు నెలల క్రితం కూలర్లు విక్రయించిన ధరలతో పోల్చుకుంటే ప్రస్తుత ధరలు సుమారు 30 నుంచి 40 శాతం పెరిగినట్లు వినియోగదారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గతంలో పోలిస్తే ఈ ఏడాది వేసవి తొందరగానే వచ్చేసింది. ఫిబ్రవరి నుంచే ఎండల తీవ్రత కొద్దిగా పెరుగుతూ వస్తోంది. ఇప్పుడే ఎండలు ఇలా ఉంటే ఇక ఏప్రిల్ చివరి వారాలు, మే నెలలను తలచుకుని ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఎండ వేడిమికి తట్టుకోలేక ఇంట్లో ఏసీలు, కూలర్లు వేసుకోని చల్లగా సేదతీరుతున్నారు.

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి..



ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాం. గతంలో చిన్నపాటి కూలర్లు రూ.1,500 చెల్లిస్తే.. వచ్చేవి. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండాపోయింది. కూలర్ కొనాలంటే రూ.2,500 చెల్లించాల్సి వస్తోంది. ఎండ వేడిమిని భరించలేని స్థితిలో ధరను లెక్క చేయకుండా ఉక్కపోతకు ప్రత్యామ్నాయంగా కూలర్లు కొనుగోలు చేయాల్సి వస్తుంది.

– మహ్మద్ ఫిరోజ్ ఖురేషీ, వైరా

డిమాండ్ పెరిగింది..



గ్రామీణ ప్రాంతాల్లో గతంలో భారీ వృక్షాలు ఉండడంతో పల్లె ప్రజలు ఆ చెట్ల కింద సేదతీరి అలసటను తీర్చుకునే వారు. కాలక్రమేనా చెట్లు అంతరిస్తున్న నేపథ్యాన పల్లె ప్రజలు ఉక్కపోతను భరించలేక ఏసీలు, కూలర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రజలు అధికంగా కూలర్లు కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో వీటికి మార్కెట్‌లో డిమాండ్ పెరిగింది.

– కోసూరి వెంకటరమణ, పాలడుగు

ఎక్కువగా అమ్ముడుపోతున్నాయి..



ఎండ వేడి పెరుగుతుండటంతో కూలర్లు ఎక్కువగా అమ్ముడుపోతున్నాయి. దూర ప్రాంతాల నుండి వచ్చి మరి కూలర్లు కొనుగోలు చేస్తుండడం వలన ఎప్పటికప్పుడు కూలర్ల స్టాక్ అయిపోతుండడం వలన వెంటనే ఆర్డర్ల మీద కూలర్లు తెప్పించి ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నాయి.

– మిట్టపల్లి వినోద్‌కుమార్, కూలర్ల విక్రయదారుడు, వైరా

సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సత్తుపల్లిరూరల్: జేవీఆర్ ఓసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు శనివారం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో జేవీఆర్ ఓసీ మేనేజర్(ఆపరేషన్) దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. వంద టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిన జేవీఆర్ ఓసీ ఉద్యోగులకు ప్రత్యే బహుమతి ఇవ్వాలని, ఎన్ మైనస్ వన్ ప్లేడే పద్ధతిని తీసివేయాలని, ఇతర సమస్యలపై జేవీఆర్ ఓసీ ఐఎన్‌టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు కోరారు. ఎన్‌టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ భట్టి విక్రమార్క, క్రాంతికుమార్, జాయింట్ సెక్రటరీ భాస్కరనాగప్రసాద్, ఫిట్ సెక్రటరీ రామారావు, చెన్నకేశవరావు, కోటి, ఐవి రెడ్డి, అశోక్, నాగేందర్, సురేష్, నాగార్జున, లింగమూర్తి, పాషా, సత్యనారాయణ, కిషన్, బద్రు, శ్రీను పాల్గొన్నారు.

నష్టపోయాం ఆదుకోండి..

ఏన్కూరు: ఓ విత్తన కంపెనీ డీలర్ మాయమాటలు నమ్మి మొక్కజొన్న సాగు చేసి నష్టపోయిన తమను తమను ఆదుకోవాలని పలువురు రైతులు కోరారు. మండలంలోని కాలనీ నాచారం గ్రామానికి చెందిన యోహాను, వీరన్న, నర్సింహారావు తదితరులు మొక్కజొన్న సాగు చేశారు. అయితే, వీరికి ఓ డీలర్ ఇచ్చిన మొక్కజొన్న విత్తనాలు నాటి 70 రోజులు దాటినా మొక్కలు ఎదగడం లేదు. ఈమేరకు రైతులు శనివారం వ్యవసాయాధికారులు ఫిర్యాదు చేయగా, తమకు పరిహారం ఇప్పించాలని కోరారు.

తిరునాళ్లు ప్రారంభం

వేంసూరు: మండల పరిధిలోని కుంపర్తిలో కొలువుదీరియున్న మారెమ్మ తల్లి తిరునాళ్ల వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారి తీరొక్కపూలతో అలకరించి, ప్రత్యేక పూజలు, కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు.



మారెమ్మ తల్లి ఊరేగింపు

మాజీ ఎమ్మెల్యే పర్యటన

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి గ్రామంలో శనివారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు నాయుకులు, కార్యకర్తలు కలుసుకున్నారు. పలు వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, దిరిశాల దాసురావు, కుర్నవల్లి సొసైటీ అధ్యక్షులు అయిలూరి ప్రదీప్‌రెడ్డి, శివారెడ్డి, శీలం శ్రీనివాస రెడ్డి, కటారి కృష్ణ, సురేందర్‌రెడ్డి, పోతురాజు వెంకటయ్య పాల్గొన్నారు.

వైభవంగా ప్రతిష్ఠ మహోత్సవం



పూజలు నిర్వహిస్తున్న సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని జవహర్‌నగర్‌లో శ్రీవేణుగోపాలస్వామి ఆలయం పునఃప్రతిష్ఠ, విగ్రహప్రతిష్ఠ మహోత్సవాలు వేదపండితుల ఆధ్వర్యాన శనివారం మేళతాళాల నడుమ వైభవంగా జరిగింది. కామవరపుకోట శ్రీలక్ష్మిహయగ్రీవ లలిత శ్రీపీఠం సుదర్శనం రామదుర్గ కుమారాచార్యులు ఆధ్వర్యాన విశేష పూజలు, హోమాలు, ప్రతిష్ఠ మహోత్సవ పూజలు, శ్రీరుక్మిణి సత్యభామసమేత శ్రీవేణుగోపాలస్వామి, దేవాతామూర్తులు, ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి శాంతి కల్యాణం నిర్వహించారు. సుమారు 10వేల మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మున్సిపల్ కమిషనర్లు కె.సుజాత, రవిబాబు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు వెంకటేశ్వరరావు, రామకృష్ణ, బాపయ్య, చెన్నారావు, శైలజ, వాసు, పద్మ, మంగ, వాణి, మల్లీశ్వరి, సరళ, శ్రీను, రమాదేవి, బాబి, సురేష్, మాధురి మధు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

మధిర(చింతకాని): మండలంలోని చిన్నమండవ మున్నేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను జగన్నాథపురం గ్రామ సమీపాన పోలీసులు శనివారం సీజ్ చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు తేలడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల్ మీరా తెలిపారు.

భాగ్యనగర్‌లో ప్రతిష్ఠ పూజలు



యాగ పూజలో పాల్గొన్న భక్తులు

కారేపల్లి: మండలపరిధిలోని భాగ్యనగర్‌తండా డీబీ సెంటర్‌లో బొడ్రాయి , ముత్యాలమ్మతల్లి విగ్రహాల ప్రాణప్రతిష్ఠ సందర్భంగా శనివారం యాగశాలలో మహాపూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వేదపండితులు ఓంకారశర్మ పూజరుల బృందం ఆధ్వర్యంలో ప్రతిష్ఠ పూజలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు గుగులోతు గూట్యా లీలా దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జర్పుల హీరాలాల్ పద్మ దంపతులు బొడ్రాయి శ్రీదేవి భూదేవి విగ్రహాలను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు అఖిల్ శాస్త్రి, వేల్పుల వీరస్వామి శర్మ, గుగులోతు కిషన్, గుగులోతు చిన్న, జైత్రామ్, బాణోతు లింగు, గుగులోతు దద్‌లా, బాలియా, హేమ్‌చంద్, హీరాలాల్, లాలు, శివ, సుదీప్, గిరి, సందీప్, అజ్మీర వీరన్న, సొసైటీ డైరెక్టర్ హీరాల్, సంతగుడి చైర్మన్ అడ్డగోడ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

కల్లూరు: స్థానిక చంద్రుపట్ల క్రాస్ రోడ్ వద్ద కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మజ్జిగతో చలివేంద్రం ఏర్పాటుచేసి మజ్జిగ పంపిణీ చేశారు. అదేవిధంగా ఆర్‌టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు, ఆర్‌టీసీ సిబ్బందికి సంపశాల అశోక్ జ్ఞాపకార్థం అతని కుటుంబసభ్యులు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. నాయకులు పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యం బాబు, యాసా శ్రీకాంత్, ఎస్‌కె.ఉస్మాన్, మచ్చా వెంకటేశ్వరరావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, జోనెబోయిన గోపాలరావు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకం నిర్వీర్యం..

- ఎమ్మెల్యే రాగమయి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి

కల్లూరురూరల్: యూపీఏ హయంలో ప్రవేశపెట్టిన ఉపాధిహామీ పథకాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఆరోపించారు. ఉపాధిహామీ పథకం నిర్వహణ తీరును మండలంలోని చంద్రుపట్ల, పుల్లయ్యబంజరులలో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీలో పని చేస్తున్న ప్రదేశాలలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రామగయి సందర్శించి కూలీలతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ పథకానికి నిధుల కోత పెట్టిందని ఆరోపించారు. దేశంలోని ఉపాధిహామీ పథకానికి మూడు లక్షల కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 60వేల కోట్ల రూపాయలు చెల్లించారని ఎమ్మెల్యే మట్టా రాగమయి స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీ ప్రధాని అయితే మరిన్ని సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరుతాయని, ఉపాధిహామీ కూలీలకు రోజుకు రూ.400 చెల్లించడం జరుగుతుందన్నారు. ఉపాధిహామీ కూలీల సమస్య గురించి పార్లమెంట్‌లో గట్టిగా మాట్లాడాలంటే కాంగ్రెస్ పార్టీ ఎంపిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్‌రావు, పెద్దబోయిన నర్సింహారావు, భాగం ప్రభాకర్ చౌదరి, కిష్టంశెట్టి కొండలు, ఏనుగు సత్యంబాబు, ఎస్‌కె.యాకూబ్‌అలీ, పాపబత్తిని నగేష్, భూక్యా శివ, బుర్రి వీరయ్య, బోబోలు కృష్ణయ్య, బందెల కృష్ణయ్య పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు



వైరా: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



సత్తుపల్లిరూరల్: డివిజన్ కార్యాలయంలో..



తల్లాడలో..

వైరా: టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం పతాకాన్ని నాయకులు కేసీ వెంకటేశ్వర్లు పతాకాన్ని ఆవిష్కరించారు. సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు, రామకృష్ణ, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక డివిజన్ కార్యాలయంలో సత్తుపల్లి మండలాధ్యక్షుడు బాల నాగేశ్వరరావు సంఘ జెండాను ఎగురవేశారు. డివిజన్ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరెడ్డి, ఐ.నాగేశ్వరరావు, శేషు, ఉదయ్, సూరయ్య, రమేష్, రాహుల్, బాలయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తల్లాడ: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ పతాకాన్ని నాయకులు రెడ్డెం కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె.రంజాన్, ఎంఈఓ ఎన్.దామోదరప్రసాద్, మండలాధ్యక్షుడు కె.శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బి.సుధాకర్, నాయుకులు కె.రామకృష్ణారావు, ఎస్‌వీ, కె.రాధ, నరసింహారావు, పాపయ్య, ప్రగతికుమారి ఉన్నారు.

బోనకల్: మండల కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ పతాకాన్ని జిల్లా కమిటీ సభ్యులు సర్దా బాబు ఎగురవేశారు. జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, మండల అధ్యక్ష, కార్యదర్శులు ప్రీతం, రామకృష్ణ, రమేష్, భూపాల్‌రావు, సౌభాగ్యలక్ష్మీ, రంగారావు, కోటేశ్వరరావు, లక్ష్మీ, రాణి, అనిత, అరుణకుమారి, శ్రీనివాసరావు, నారాయణ, అప్పారావు ఉన్నారు.

ముదిగొండ: మండలపరిధిలోని న్యూలక్ష్మీపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సంఘం పతాకాన్ని సీనియర్ కార్యకర్త మైత్రి ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి సురేష్, ప్రధాన కార్యదర్శులు బాబు, జ్యోతి, జహీర్, కిషన్, నాయకులు కోటేశ్వరరావు, నాసరయ్య, నాగరాజు, రంగారావు, సనీత, ఉషాకుమారి, పద్మావతి, అరుణాదేవి, మాధవి, హర్షిత, ప్రసాద్ పాల్గొన్నారు.



బోనకల్‌లో...



ముదిగొండలో..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎర్రుపాలెం: మండలంలోని వెంకటాపురం,ఎర్రుపాలెం గ్రామాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈఈ జి.అనూష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో ఉదయం 8గంటల నుండి 12 గంటల వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని జమలాపురం, నారాయణపురం, ఎర్రుపాలెం, మీనవోలు, రేమిడిచర్ల, కొత్తపాలెం, తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.